





# Voice of Jagadguru

advaitam paramanandam — an e-magazine on advaita

## Navratri Special - Jagadguru Vani - అనుగ్రహ భాషణం




### భగవంతుని చర్యలన్నీ సమర్థనీయమే

### (All acts of God are fully justified)

మహాభారత యుద్ధ కాలంలో శ్రీకృష్ణుని ప్రవర్తన అందరికీ ఆశ్చర్యాన్ని కలుగజేసింది "ఆయనకి కూడా రాగ ద్వేషాలు ఉన్నాయా" అని.

ఉదాహరణకు, సైంధవ వధ సంఘటనలో, శ్రీ కృష్ణుడు తన సుదర్శన చక్రంతో సూర్య మండలాన్ని అడ్డగించి, కౌరవులకు సూర్యాస్తమయం అనే భ్రమను కల్పించి అర్జునుడి చేత సైంధవుని యొక్క తలను శిరచ్ఛేధనం గావించినాడు. కొంతమంది దీనిని పక్షపాత చర్యగా చూడవచ్చును. వాస్తవానికి, మహాపురుషులు ప్రసాదించిన శాపానుగ్రహములు నిరర్ధకం కాకుండా, వ్యక్తుల యొక్క విధి లిఖితాన్ని అమలుపరచటమే భగవంతుని యొక్క కర్తవ్యం. సూర్యాస్తమయం నాటికి సైంధవుడిని చంపకపోతే తనకు తాను ప్రాణ త్యాగము చేసుకుంటానని అర్జునుడు ప్రతిజ్ఞ చేశాడు. సైంధవుడి శిరస్సు ఎవరి చేతుల పై నుండి భూమిపై పడుతుందో వారి శిరస్సు నూరు చెక్కలు అవుతుంది అని సైంధవుడి తండ్రి శపించియున్నాడు.

धरण्यां मम पुत्रस्य पातयिष्यति यश्शिरः । तस्यापि शतधा मूर्धा फलिष्यति न संशयः॥

తొలుత, అర్జునుడు జన్మించినప్పుడు, అతను తన సోదరులతో కలిసి మూడు అశ్వమేధ యాగములు చేస్తాడని అశరీరవాణి పలికింది. కాబట్టి ఇది కూడా సఫలము కావలసియున్నది.

जातमात्रे कुमारे तु वागुवाचाशरीरिणी । भ्रातृभिः सहितो वीरस्त्रीन्मेधानाहरिष्यति ॥

ఇప్పుడు, సంఘటనల యొక్క మలుపులను చూద్దాం. సూర్యాస్తమయానికి ముందు సైంధవుడిని చంపకపోతే, అర్జునుడు తనను తాను చంపుకుంటాడు. అర్జునుడి చేతిలో సైంధవుడు మరణిస్తే, అర్జునుడి తల వేయి ముక్కలైపోతుంది. ఈ పరిస్థితులలో అర్జునుడు మరణిస్తే, అశరీరవాణి యొక్క వాక్కు అసత్యమౌతుంది. ఒకవేళ సైంధవుడిని తన చేతులతో చంపిన తర్వాత కూడా అర్జునుడు ఇంకా జీవించి ఉంటే, సైంధవుడి తండ్రి ఇచ్చిన శాపం నిరర్ధకం అవుతుంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని, శ్రీ కృష్ణుడు సైంధవుని తల తన స్వంత తండ్రి చేతుల మీదుగా క్రిందకు నేల మీద పడిపోయేలా చేశాడు.

ఇక్కడ రాగ ద్వేషములకు చోటు లేదు. భగవంతుడు మాత్రమే ఇలాంటి సమన్వయం తీసుకొనిరాగలడు. అందువల్ల, భగవంతుని యొక్క ప్రతి చర్య పూర్తిగా సరి అయినది మరియు సమర్ధనీయమైనది అని మనం అర్థం చేసుకోవాలి.

జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి
శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji


## కాశ్మీర్‌లో శారదా దేవి నూతన ఆలయ ప్రతిష్ఠ

“సర్వజ్ఞ పీఠం” నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ నూతన దేవాలయం, జగద్గురువులు శ్రీ ఆది శంకరాచార్యులు జాతిని ఏకీకృతం చేసేందుకు చేసిన కృషికి నిదర్శనం.



The Jagadgurus of Sringeri Sharada Peetham blessing the Kashmir Sharada Sarvajna Peeth Yatra Committe


ఫిబ్రవరి 3, 2022న, శ్రీ రవీందర్ పండిట్ నాయకత్వంలో కాశ్మీర్‌లోని శారద యాత్ర (సర్వజ్ఞ పీఠం) ఆలయ కమిటీ సభ్యులు శృంగేరిని సందర్శించినారు. దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాధీశ్వర జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామీజీ, జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామిజీల దర్శనం మరియు శారదా దేవి దర్శనం చేసుకుని కాశ్మీర్‌లో శారదా దేవి నూతన ఆలయ నిర్మాణానికి మార్గనిర్దేశం చేయమని కోరుతూ జగద్గురువుల ఆశీస్సులు కోరినారు. కాశ్మీర్‌లోని శారదా (సర్వజ్ఞ) పీఠానికి 40 కిలోమీటర్ల దూరంలో, కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖకు దగ్గర లో ఉన్న తీత్‌వాల్ (Teetwal) పట్టణంలో కొత్త ఆలయాన్ని నిర్మించనున్నారు. కమిటీలోని ప్రధాన సభ్యులను ఆశీర్వదించి, ఈ ఉదాత్తమైన కార్యక్రమానికి అవసరమైన అన్ని సహాయ సహకారములు అందజేస్తామని శృంగేరి జగద్గురువులు తెలిపినారు.



# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita





The Jagadgurus of Sringeri Sharada Peetham blessing the Kashmir Sharada Sarvajna Peeth Yatra Committe

**<u>భారతదేశం యొక్క ఏకీకృత  శక్తి: జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య</u>**

1200 సంవత్సరాల క్రితం ఈ భూమిపై అవతరించిన జగద్గురువులు శ్రీ ఆది శంకరాచార్యులు చేసిన అపురూపమైన కృషి, అసమానమైన సేవ వల్లనే మనం ఇప్పుడు హిందూ మతం లేదా సనాతన ధర్మాన్ని ఆచరించేవారిగా జీవించగలుగుతున్నాము అనడంలో ఎటువంటి సందేహం లేదు. దారి తప్పి అంధకారములో మునిగియున్న భారతీయులను ఉద్ధరించుట కొరకై కైలాస పరమేశ్వరుడు శ్రీ శంకరాచార్యుల రూపములో ఆవిర్భవించెను. అతి చిన్న  వయస్సులోనే శ్రీ శంకరులు అనేక భాషలలో ప్రావీణ్యం సంపాదించినారు. ఎనిమిది సంవత్సరాల వయస్సులోనే, వారు నాలుగు వేదాలలో ప్రావీణ్యత  సంపాదించి, సమస్త ఐహిక వాంఛలను పక్కనపెట్టి, మానవాళి శ్రేయస్సు కోసం అన్నీ త్యజించి, సన్యాస-ఆశ్రమాన్ని స్వీకరించినారు. అతి పిన్న వయస్సు నుండి వారి లే లేత అడుగులు భారతావని పై ఆ సేతు హిమాచలం నడయాడినాయి. దేశ పవిత్రతను మరియు హిందూ ధర్మాన్ని పునరుజ్జీవింపచేసి, సుస్థిరం మరియు వ్యాప్తి చేయడానికి తాను తలపెట్టిన మహా యజ్ఞం లో నిమగ్నమయ్యారు. జాతి శ్రేయస్సు పట్ల శ్రద్ధ వహిస్తూ, తనకు ఎదురైన అన్ని ఇబ్బందులను మరియు సవాళ్లను పరిష్కరించి, మార్గం సులభతరం  చేశారు.  ఇది నిజంగా సముచితం, ఎందుకంటే సంపూర్ణ వైరాగ్య భావన గల ఆచార్యులు తమ తపః శక్తితో అన్నింటినీ సాధించి మహా జ్ఞానులుగా ప్రకాశిస్తారు.

Our mail ID : info@voiceofjagadguru.com

ఆది శంకరుల మొదటి ప్రయాణం కేరళలోని కాలడి నుండి ప్రారంభమై కాలినడకన మధ్యప్రదేశ్‌లోని నర్మదా నది ఒడ్డు వరకు  దాదాపు  1700 కిలోమీటర్ల ప్రయాణము సాగింది.  అత్యాధునిక మౌలిక సదుపాయములు మరియు ఎక్స్‌ప్రెస్ హైవేలు కలిగిన ఈ రోజులలో అయితే, రోడ్డు మార్గం ద్వారా  వాహనంపై ప్రయాణించడానికి దాదాపు 36 గంటల సమయం  పడుతుంది.  దట్టమైన అడవుల గుండా నడిచిన ఆ ప్రయాణం,  శ్రీ శంకరుని కాలంలో ఎంత సమయం పట్టిందో ఒక్క సారి మనం ఆలోచించాలి.  అద్వైత వేదాంత సిద్ధాంతాన్ని, హైందవ ధర్మాన్ని ఏకీకృతం చేసిన భారతీయ తత్వవేత్త, వేదాంత వేత్త ఆది శంకరాచార్యులు.

నర్మదా నది ఒడ్డున, శ్రీ శంకరులు తొలుత తమ గురువైన శ్రీ గోవింద భగవత్పాదుల దర్శనం పొంది, గురువుల నుండి పరంపరాగత క్రమ సన్యాసం స్వీకరించి, వారి వద్ద శాస్త్రాలను అభ్యసించినారు. పన్నెండేళ్ల వయస్సులోనే, వారు అన్ని శాస్త్రములను అధ్యయనం గావించి,  ఉపనిషత్తులలో ప్రకటించిన విధంగా అద్వైత సిద్ధాంతం లో నిమగ్నమైనారు. పదహారేళ్ల వయస్సులో,  వారు బ్రహ్మ సూత్రములకు, ఉపనిషత్తులకు మరియు భగవద్గీతలకు భాష్యములు వ్రాసినారు. వీటిని ప్రస్థానత్రయం  అని పిలుస్తారు. వేదాంత, పురాణేతిహాసములను సులభంగా అర్థం చేసుకోవడానికి సహాయపడే అనేక ప్రకరణ గ్రంధములను, మరియు మనిషిని భక్తి మార్గంలో నడిపించడానికి ఉపయోగపడే  వివిధ స్తోత్ర గ్రంధములను రచించినారు.

భక్తులను అనుగ్రహించడానికి విష్ణువు, శివుడు, అమ్మవారు  మొదలైన వివిధ రూపాలలో వ్యక్తమయ్యే పరమాత్మ ఒక్కడే అన్న వేదాంత  సూత్రాన్ని ఉటంకిస్తూ, బలపరుస్తూ, సమాజంలోని వివిధ వర్గాలను ఏకం చేయడానికి శ్రీ శంకరాచార్యుల వారు కృషి చేసినారు.

మన దేశం నలువైపులా మూడుసార్లు, కాలినడకన ప్రయాణించి, అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిచోటా ప్రచారం చేశినారు. ధర్మం మరియు వేదాంత సూత్రములను సదా ప్రజలకు అందుబాటులో వుంచడానికి మరియు అద్వైత వేదాంత వ్యాప్తికి అనుగుణంగా  వారు భారతదేశంలోని నలుదిశల్లోనూ నాలుగు ఆమ్నాయ పీఠములను స్థాపించినారు.  మఠ-ఆమ్నాయ స్తోత్రంలో ఇలా చెప్పబడింది:

**చతుర్దిక్షు ప్రసిద్ధాసు ప్రసిద్ధ్యర్థం స్వనామతః |**

**చతురోఽథ్ మఠాన్ కృత్వా శిష్యాంశ్స్థాపయద్విభుః | || 1 ||**

**చకార సంజ్ఞామాచార్యశ్చతురాం నామభేదతః |**

**క్షేత్రం చ దేవతాం చైవ శక్తిం తీర్థం పృథక్పృథక్ || 2 ||**

దక్షిణమున శృంగేరిలో శారదా పీఠమున తమ శిష్యులైన శ్రీ సురేశ్వరాచార్యులను, పశ్చిమమున ద్వారకా క్షేత్రములో కాళికా పీఠమున శ్రీ పద్మ పాదాచార్యులను, తూర్పున జగన్నాథ క్షేత్రములో గోవర్ధన పీఠమున శ్రీ హస్తామలకాచార్యులను, ఉత్తరమున బదరికాశ్రమములో జ్యోతిష్ పీఠమున శ్రీ తోటాకాచార్యులను అధిపతులుగా నియమించినారు. వారు పీఠమును, పీఠాధి దేవతను, తీర్థమును మరియు ప్రతి పీఠమునకు మహా-వాక్యాన్ని కూడా నిర్ణయించినారు.

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు హిందూ ధర్మాన్ని అనుసరించే ప్రతి ఒక్కరికీ సంబంధించినవారు. వారు తమ దివ్య తపః శక్తుల ద్వారా, మానవాళి కి సహాయం చేశినారు. దేశమంతటా వైదిక నియమాలను ప్రచారం చేయడం ద్వారా విభజన కారకాలను రూపుమాపడానికి మరియు భారతదేశం అంతటా ఐక్యతను తీసుకురావడానికి వారు చేసిన అవిరళ కృషికి, సేవకు దేశం మొత్తం చేత నేటికీ సముచితంగా పూజింపబడుచున్నారు.

భారతదేశము లో నలు దిక్కులా విస్తరించి ఉన్న పవిత్ర పుణ్య క్షేత్రములలో నిర్ణీత విధి విధానములను, పూజా విధులను వ్యవస్థీకరించడం ద్వారా, వారు అందరి మధ్య ఐక్యతను తీసుకొని వచ్చారు.

వారు చోళ ప్రాంతానికి (ప్రస్తుత తమిళనాడులో భాగం) చెందిన స్థానికులను గుజరాత్‌లోని ప్రముఖ దేవాలయములలో ప్రధాన అర్చకులుగా, పండితులుగాను నియమించినారు. అదే విధముగా కేరళ స్థానికులను కేదార్ నాథ్ మరియు బద్రీనాథ్‌లలోని పుణ్య క్షేత్రములలోను, కర్ణాటక స్థానికులను నేపాల్ లోనూ, మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన స్థానికులను రామేశ్వరంలోని ముఖ్యమైన స్థానాల్లో ప్రధాన అర్చకులుగా నియమించబడటం మనం ఇప్పటికీ చూస్తున్నాము. ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది. ప్రధమముగా 'నేను భారతీయుడ్ని' అని ప్రజలలో ఏకతా భావాన్ని కలిగిస్తూ, తద్వారా దేశం మొత్తం మీద సామాజిక-సాంస్కృతిక ఏకీకరణకు మార్గం సుగమం చేసినారు.

## కాశ్మీర్‌లోని సర్వజ్ఞ-పీఠం

దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠం 12వ ఆచార్య జగద్గురు శ్రీ విద్యారణ్య మహాస్వామీజీ విరచితమైన "మాధవీయ శంకర దిగ్విజయం" శ్రీ శంకర భగవత్పాదుల వారి జీవిత చరిత్రను తెలుపుతుంది. ఇది నాలుగు ఆమ్నాయ పీఠములచే గౌరవించబడుతూ ప్రామాణిక గ్రంథంగా పరిగణించబడుచున్నది. ఈ రచనలో జగద్గురు శ్రీ విద్యారణ్య మహాస్వామి వారు ఇలా పేర్కొన్నారు:

Our mail ID : info@voiceofjagadguru.com

**జంబూద్వీపం శస్యతేఽయస్యాం పృథివ్యాం తత్రాప్యేతన్మణ్డలం భారతాఖ్యమ్ ।**

**కాశ్మీరాఖ్యం మన్డలం తత్ర శస్తం యాత్రాఽస్తేఽసౌ శారదా వాగధీశా ॥**

**ద్వారైర్యుక్తం మాండపైః తచ్చతుర్భిః దేవ్యా గేహం యత్ర సర్వజ్ఞపీఠమ్ ।**

**యత్రాఽఽరోహే సర్వవిత్సజ్జనానాం నాన్యే సర్వే యత్ప్రవేష్టుం క్షమన్తే ॥**


ఈ భూమిపై జంబూద్వీపము సర్వోన్నతమైనది. జంబూద్వీపంలో, భరత ఖండం పవిత్రమైనది. ఈ పవిత్ర భూమి పై, వాగ్దేవి (వాక్కుల దేవత) అయిన శ్రీ శారదా దేవి అధిష్టించిన కాశ్మీర్ ప్రాంతం ప్రముఖమైనది. కాశ్మీర్‌లో స్థాపించబడి నాలుగు దిక్కులలో నాలుగు ప్రవేశ ద్వారములు కలిగిన ఈ ఆలయం, శారదా దేవి నిలయంగా 'సర్వజ్ఞ పీఠం' గా ప్రసిద్ధి చెందినది. సర్వజ్ఞుడు మాత్రమే ఈ సర్వజ్ఞ పీఠాన్ని (సింహాసనాన్ని) అధిరోహించ గలడు.



ఒకసారి జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యులు దేశాన్ని చుట్టివస్తున్నప్పుడు, కాశ్మీర్‌లోని శారదా దేవికి సంబంధించిన ఈ సర్వజ్ఞ పీఠం గురించి తెలుసుకున్నారు. మూడు దిక్కుల నుంచి వచ్చిన పండితులు సర్వజ్ఞ పీఠం తలుపులు తెరిచి ఆయా ద్వారాల ద్వారా సింహాసనాన్ని అధిరోహించగా, దక్షిణ ద్వారం మాత్రం అప్పటి వరకు తెరవబడలేదు.

దక్షిణ భారతదేశము ఎదుర్కొంటున్న ఈ లోపాన్ని (సర్వజ్ఞ పీఠానికి సంబంధించి) పరిష్కరించడానికి, కేరళ నుండి శ్రీ శంకరాచార్యులు కాశ్మీర్ వెళ్లి, వివిధ వేదాంత పండితులతో తర్కించి వారికి తగిన సమాధానాలు ఇచ్చినారు. శారదా దేవి వేసిన ప్రశ్నకు కూడా తగిన సమాధానం చెప్పి, ఆపై సర్వజ్ఞ పీఠాన్ని అధిరోహించినారు.

## కాశ్మీర్ మరియు శృంగేరి



పురాణాల కాలం నుండి కాశ్మీర్ మరియు శృంగేరి మధ్య చాలా అవినాభావ సంబంధం ఉన్నది. కశ్యప మహర్షి కాశ్మీర్‌లో తపస్సు చేసినాడు. ఆయన కుమారుడు విభాండక మహర్షి, మనవడు ఋష్యశృంగ మహర్షి శృంగేరిలో తపస్సు చేశారు. అతి ప్రాచీన "నీలమత" పురాణం ప్రకారం, కాశ్మీర్ ప్రాంతం ఆది వరాహ స్వామికి సంబంధించిన మూల క్షేత్రం. కాబట్టి ఈ ప్రాంతంలోని కొంత భాగాన్ని 'వరాహముల' అని కూడా పిలుస్తారు. నేటికీ, కాశ్మీర్‌లో 'బారాముల్లా' అనే పేరుతో ఒక ప్రసిద్ధ ప్రదేశం ఉన్నది. ఇదే తరహాలో శృంగేరి గుండా ప్రవహించే తుంగభద్ర నది, ఉద్భవించిన పర్వతాన్ని వరాహ పర్వతం అని అంటారు. వరాహ స్వామి దంష్ట్రముల నుండి తుంగభద్ర నది ఉద్భవించిందని స్కాంద పురాణం చెబుతోంది.



రెండు సహజ శత్రువులైన పాము మరియు కప్ప, తమ శత్రుత్వాలను విడిచిపెట్టి, స్నేహపూర్వకంగా జీవించడాన్ని చూసిన జగద్గురువులు శ్రీ ఆది శంకరాచార్యులు ఈ ప్రాంతాన్ని అత్యంత పవిత్రంగా భావించి, నాలుగు ఆమ్నాయ పీఠాలలో మొట్ట మొదటిది అయిన దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠమును శృంగేరి వద్ద స్థాపించడానికి ఎంచుకున్నారు. శ్రీ చక్ర యంత్రం మీద శారదా దేవి మాతను ప్రతిష్టించి, పూజించినారు. దీని గురించి మఠం-ఆమ్నాయ స్తోత్రం ఇలా చెబుతోంది:

**మలహానికరం లింగం విభాండక-సుపూజితం |**

**యాత్రాస్తే ఋష్యశృంగస్య మహర్షేరాశ్రమో మహాన్ ||**

**వరాహో దేవతా తత్ర రామక్షేత్రముదాహృతం |**

**తీర్థం చ తుంగభద్రాఖ్యం శక్తిః శ్రీశారదేతి చ ||**

Our mail ID : info@voiceofjagadguru.com

దీని అర్థం: దక్షిణ పీఠానికి క్షేత్ర దేవుడైన వరాహ స్వామి యొక్క ప్రాంతములో, విభాండక మహర్షి పూజించిన మలహానికరేశ్వర లింగము గల ఈ ప్రాంతమున ఋష్యశృంగ మహర్షి ఆశ్రమం కూడా వున్నది. శృంగేరి శారదా పీఠానికి సంబంధించిన క్షేత్రం రామేశ్వరం, తీర్థం తుంగభద్ర మరియు శక్తి శారదా దేవి. దుర్గ, లక్ష్మీ, సరస్వతీ దేవతలుగా, త్రిశక్తి స్వరూపిణి అయిన పరాశక్తి శారదా దేవిని జగద్గురువులు శ్రీ ఆదిశంకరాచార్యులు వారు శృంగేరిలో ప్రతిష్ఠించినారు.

ఇంకా, శృంగేరిలోని జగద్గురువులు మరియు కాశ్మీర్ రాజవంశం మధ్య చాలా కాలంగా గురు-శిష్య అనుబంధం ఉండేది. శృంగేరి శారదా పీఠం 34వ జగద్గురువు శ్రీ చంద్రశేఖర భారతి మహాస్వామి వారికి 1919లో అప్పటి కాశ్మీర్ మహారాజు ప్రతాప్ సింహ సమర్పించిన లేఖలలో ఒకటి ఈ సంఘటనకు సాక్ష్యంగా నిలబడి వున్నది. జగద్గురువుల నుండి వ్యాస-అక్షతను స్వీకరించినందుకు గాను మహారాజు వారు తమ లేఖలో, కృతజ్ఞతలు తెలిపినారు.

శృంగేరి శారదా పీఠం యొక్క 35వ జగద్గురువు, శ్రీ శ్రీ అభినవ విద్యా తీర్థ మహాస్వామి వారు జూన్ 1967లో తమ ధర్మ విజయ యాత్రలో కాశ్మీర్‌ను అలంకరించినారు (దర్శించినారు). తమ అనుగ్రహ భాషణలు ద్వారా మరియు చంద్రమౌళీశ్వర పూజల ద్వారా కాశ్మీర్ ప్రజలను సంపూర్ణముగా ఆశీర్వదించినారు. జగద్గురువులు కూడా 'శంకరాచార్య కొండను' దర్శించి, జ్యేష్టేశ్వర స్వామిని పూజించినారు. జగద్గురువుల విజయ యాత్రా సమయంలో, మహాస్వామి వారి నుండి శివదీక్ష మరియు మంత్రోపదేశమును స్వీకరించడానికి రామేశ్వరం నుండి సేతురామనాథ్ అభ్యంకర్ అను అర్చకుడు కాశ్మీర్‌ను సందర్శించినారు. జూన్ 12, 1967 న శివదీక్షతో వారు ఆశీర్వదించబడ్డారు తద్వారా రామేశ్వరంలో శ్రీ రామనాథ స్వామిని అర్చించడానికి అర్హత పొందినారు. జగద్గురువులు శ్రీ ఆది శంకరాచార్యుల చే ప్రారంభించబడిన ఈ సంఘటన గత వెయ్యి సంవత్సరాలుగా కొనసాగుతూ జాతీయ సమైక్యతకు దృష్టాంతంగా నిలబడి వున్నది. కాశ్మీర్, రామేశ్వరం, మహారాష్ట్ర ప్రాంతాలకు మరియు శృంగేరికి మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలకు కూడా ఇది ప్రతీకగా నిలిచి వున్నది. జగద్గురువులు శ్రీ ఆదిశంకరాచార్యుల చే ఏర్పాటు చేయబడిన విధానం ప్రకారం, శృంగేరి జగద్గురువుల నుండి శివ దీక్షను పొందిన మహారాష్ట్ర అర్చకులు మాత్రమే శ్రీ రామనాథ స్వామి క్షేత్రంలో (రామేశ్వరం లో) పూజలు చేయడానికి అర్హులు. ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది.

శృంగేరి శారదా పీఠం యొక్క ప్రస్తుత ఆచార్యులు జగద్గురు శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారు, 1994లో తమ అఖిల భారత పర్యటనలో కాశ్మీర్‌ను అలంకరించినారు (సందర్శించినారు). అక్టోబర్ 27న, జగద్గురువులు 'ఆదిశంకరాచార్య కొండను' సందర్శించి, జ్యేష్టేశ్వర స్వామికి పూజలు చేసి, సర్వ మానవాళి క్షేమం కోసం ప్రార్థించినారు.

ఆ విధంగా కాశ్మీర్ మరియు శృంగేరి మధ్య అనుబంధం చాలా కాలం పాటు కొనసాగింది.

## కాశ్మీర్‌లోని శారదా మాత ఆలయం

అనేక వందల సంవత్సరాల పాటు కొనసాగిన పురాతన సంప్రదాయం ప్రకారం, అనేక మంది నిష్ణాతులైన పండితులకు ఆతిథ్యం ఇచ్చే ప్రముఖ విద్యా పీఠమైన కాశ్మీర్ ప్రజలు, ప్రతి సంవత్సరం 'చారీ ముబారక్' యాత్రను ప్రారంభించి, శారదా దేవికి పూజలు చేసేవారు. అయితే, ఈ ఆలయం ప్రస్తుతం పాక్ ఆక్రమిత-కాశ్మీర్ (PoK)లో శిథిలావస్థలో ఉన్నది. చాలా సంవత్సరాలుగా, కాశ్మీర్ ప్రజలు ఈ ఆలయాన్ని సందర్శించడానికి ప్రత్యేక అనుమతి కొరకు ప్రయత్నం చేస్తూనే వున్నారు.



ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖకు సమీపంలో కృష్ణ గంగా నది ఒడ్డున ఉన్న తీత్‌వాల్ (Teetwal) పట్టణంలో శారదా దేవి కోసం కొత్త ఆలయం నిర్మించబడుతున్నది. శారదా మాత దేవాలయం అయిన 'సర్వజ్ఞ పీఠం' నుండి 40 కిలోమీటర్ల దూరంలో, ప్రాచీన యాత్ర మార్గంలోనే ఉన్నది ఈ నూతన ఆలయం. ఫిబ్రవరి 3న, కాశ్మీర్ శారద యాత్ర (సర్వజ్ఞ పీఠం) ఆలయ కమిటీ సభ్యులు శ్రీ రవీందర్ పండితులు, శ్రీ మోహన్ కె మోంఘ, శ్రీ రాకేష్ కౌల్ నేతృత్వంలో శృంగేరిని సందర్శించి, శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి మరియు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహాస్వామి వారి యొక్క ఆశీస్సులు మరియు వారి మార్గదర్శకత్వం కోరినారు. ఈ పర్యటన సందర్భంగా, శ్రీ రవీందర్ పండిట్, POK లోని శారద సర్వజ్ఞ పీఠం నుండి మరియు తీత్‌వాల్ నుండి జరుగుచున్న కమిటీ కార్యకలాపాలను ప్రత్యక్ష దృశ్యాలతో పాటు మహ



స్వామికి వివరించినారు. జగద్గురువులు తమ కరుణాపూరిత ఆశీర్వాదములను అనుగ్రహించి, ఈ ఉదాత్తమైన కార్యక్రమానికి అవసరమైన అన్ని సహాయ సహకారములు అందజేస్తామని పేర్కొన్నారు.

ఈ సమయంలో, కాశ్మీర్‌లోని సర్వజ్ఞ పీఠం యొక్క పురాతన నిర్మాణం నుండి పవిత్రమైన ఇసుక మరియు రెండు రాళ్లను పూజ్య గురువులకు సమర్పించినారు శ్రీ రవీందర్ పండిట్. అందులోని ఒక రాయిని తిరిగి వారికి ఇస్తూ, నూతన ఆలయ స్థలంలో ప్రతిష్ఠించమని వారిని అనుగ్రహించినారు జగద్గురువులు. కాశ్మీర్ మహారాజు రణబీర్ సింగ్ (మహారాజా ప్రతాప్ సింగ్ పూర్వీకుడు) ఆదేశానుసారం రచించబడిన 'కృత్య రత్నాకర' పేరుతో శృంగేరి మఠం యొక్క భాండాగారములలో భద్రపరచబడిన 2000 పేజీల గ్రంథమును మరియు కాశ్మీర్ రాజులు శృంగేరి జగద్గురువులకు భక్తి పూర్వకంగా వ్రాసిన లేఖలను కమిటీ సభ్యులకు చూపించినారు. శృంగేరి మఠ నిర్వాహకులు అయిన శ్రీ వి. ఆర్. గౌరీశంకర్ గారు శారదా మాత నూతన ఆలయ నిర్మాణానికి శృంగేరి మఠం యొక్క సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ, నూతన ఆలయంలో ప్రతిష్ఠించడానికి శారదా దేవి యొక్క కొత్త పంచలోహ విగ్రహాన్ని (మూర్తిని) మఠం అందజేస్తుందని తెలియజేశినారు. ........ (తెలుగు రచన: శ్రీ భాస్కరానంద నాథ)



Our mail ID : info@voiceofjagadguru.com

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringerī |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>------------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |

# VOICE OF JAGADGURU

(An e-magazine on Advaita from Sringeri)

For free Copies please mail us: Info@voiceofjagadguru.com
https://thapas.wordpress.com/

Our mail ID : info@voiceofjagadguru.com